

2లో

## లేపాక్షి ఆలయం సందర్శించిన ప్రధాని మోడీ

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జనవరి : 17 బుధవారం సంపుటి : 28 సంచిక : 12

# ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం

**- టిడిపి నాయకులు గూడూరి ఏరిక్షన్ బాబు, కందుల రామిరెడ్డి**



అగ్ని న్యూస్,పెద్దారవీడు: ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సోదరులు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటేనే సాధ్యమవుతుందని, బడుగు బలహీన వర్గాలను అక్కున చేర్చుకునేది తెలుగు దేశం ప్రభుత్వమేనని గూడూరి ఎరిక్షన్ బాబు, కందుల రామిరెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా, పెద్దారవీడు మండలం, ఏనుగులదిన్నెపాడు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యర్రగొండపాలెం తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు,మార్కాపురం నియోజక వర్గ పోల్ మేనేజ్మెంట్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి హాజరయ్యారు. ముందుగా వారు స్థానిక తెదేపా నాయకులతో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ భవిష్య త్తుకు గ్యారంటీ ఉండాలంటే తెలుగుదేశం ప్రభుత్వం ఉంటేనే సాధ్యమవుతుందని, వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలు గ్రహించాలని, ప్రజా శ్రేయస్సు కై నిత్యం పాటుపడే

## అగ్ని న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరించిన

### జడ్పిటిసి చలమారెడ్డి



అగ్ని న్యూస్ మార్కాపురం: ఎవరికి భయపడకుండా నిజాన్ని నిఖార్సుగా రాసి ప్రజల పక్షాన నిలబడి ప్రజల ఆదరణ పొంది అతి తక్కువసమయంలో పెద్ద శక్తిగా మారిన అగ్ని న్యూస్ పేపర్ యాజమాన్యం ను పెద్దార వీడు జడ్పీటీసీ చలమారెడ్డి అభినందించారు. అగ్ని పే రునుఇంటి పేరుగా మార్చుకున్న ఎడిటర్ అగ్ని రామ కృష్ణ కి, సిబ్బందికి, జడ్పిటిసి చలమారెడ్డి ప్రత్యేక అభి నందనలు తెలియజేశారు.స్థానిక పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ నందు అగ్నిన్యూస్ 2024 క్యాలెండర్ ను పెదా రవీడు జడ్పిటిసి ఏరువా చలమారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యేరువ చలమారెడ్డి మాట్లాడుతూ అవినీతి పరుల పై రాజీ లేని పోరాటం చేస్తూ 4లో

## సిలిండర్ పేలి 5 ఇల్లు దగ్ధం





### - బాధితులను పరామర్శించిన చంద్రశేఖర్

అగ్ని న్యూస్, త్రిపురాంతకం: మండలంలోని లేల్లపల్లి ఎస్టీ కాలనీలో సోమవారం ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిం డర్ పేలి 5 గృహాలు దగ్ధం అయ్యాయి. 4లో

## అట్టహాసంగా సంక్రాంతి సంబరాలు



అగ్ని న్యూస్, మార్కాపురం: మండలంలోని దరిమడుగు గ్రామంలో బట్టగిరి శివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో మొదటి బహుమతి ఐకాన్ 11 టీం గెలుపొందింది. 10,116 రూపాయలు బహుమతిని గ్రామ సర్పంచ్ బట్టగిరి గౌతమి గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ జవ్వాజి రామానుజుల రెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది. ద్వితీయ బహు మతి జైశ్రీరామ్ టీం కి జార్జి కాలేజ్ రామానుజుల రెడ్డి , బట్ట గిరి రంగారెడ్డి లు 5,116 రూపాయలు అందజేశారు.అండర్ - 14 జై భీమ్ టీం గెలుపొంది, 1,116 రూపాయలు బహు మతిని పొందారు. బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్ మెన్, బెస్ట్ ఆల్ రౌండర్ వాళ్లకి 2,116 రూపాయలు ముదిరెడ్డి అశోక్ రెడ్డి అందజేశారు. అనంతరం బిళ్ళం గోడు ఆటల పోటీలో గెలు పొందిన వారికి ముదిరెడ్డి మల్లికార్జునరెడ్డి 3,116 బహుమతు లు అందజేశారు. దరిమడుగు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కోడిపందాల శిబిరం పై దాడి



## - నలుగురిని అరెస్టు



అగ్ని న్యూస్,కనిగిరి : బట్టుపల్లి గ్రామ శివారు ప్రాంతాలలో కోడి పందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో పీసి పల్లి ఎస్ఐ జి .కోటయ్య తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో కోడిపందాలు ఆడే నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 2250 రూపాయల నగదు, రెండు కోళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఇల్లు కూలిన వృద్ధురాలికి 10 వేల ఆర్థిక సహాయం



అగ్ని న్యూస్,మార్కాపురం:ఇల్లు కూలిన పేద కుటుంబానికి కౌన్సిలర్ దూదేకుల కరిముల్లా చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేశారు. పట్టణానికి చెందిన షేక్ ఖాసింబి ఇల్లు కూలడంతో 18వ వార్డు కౌన్సిలర్ పది వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో 11 వ వార్డు ఇంచార్జ్ ఉత్తమ్ కుమార్,మల్లికార్జున రెడ్డి, అర్షద్, నూర్జాన్ తదితరులు పాల్గొన్నారు.

**అగ్ని ఇప్పుడు మీ చేతిలో :**

## లేపాక్షి ఆలయం సందర్శించిన ప్రధాని మోడీ

అగ్ని న్యూస్, అనంతపురం: శ్రీ సత్య సాయి జిల్లాలేపాక్షి పురాతన ఆలయంలో వీరభద్ర స్వామిని, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయం శిల్పకళలను సందర్శిస్తూ వివరాలను అడిగి తెలుసుకుంటూ గంట పాటు గడిపారు.అనంతరం అక్కడి నుండి బయలుదేరి పాలసముద్రం వద్ద ఉన్న 'నాసిన్' కు చేరుకున్నారు.

### ప్రధానికి ఘన స్వాగతం..

గవర్నర్ అబ్దుల్ నజీబ్, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, కేంద్ర మంత్రులు నిర్మల సీతారామన్, తదితరులు ప్రధానికి ఘన స్వాగతం పలికారు.

## ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం

ప్రజానాయకుడు చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రజలందరూ ముందుకు నడవాలని బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్ లను ప్రజలకు అందజేశారు.ఈ సందర్భంగా ఎరీక్షన్ బాబు మాట్లాడుతూ రైతులను తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే అన్ని రకాలుగా ఆదుకున్నామని, ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం రైతులను నిలువునా దగా చేసిందని, ఎన్నికల ముందు పంటలకు గిట్టుబాటు ధర ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు దాని ఊసే మర్చిపోయారని తెలిపారు.రైతులకు సబ్సిడీలపై అందించే బిందు తుంపర సేద్యం పరికరాల సబ్సిడీ ఎత్తివేసారనిరైతులకు తెలుగుదేశం ప్రభుత్వంలో సబ్సిడీలపై ట్రాక్టర్లు సరఫరా చేసాము అని ఇప్పటి ప్రభుత్వం దాన్ని మరిచిందని గుర్తు చేశారు. కందుల రామిరెడ్డి మాట్లాడుతూ పశ్చిమ ప్రాంత ప్రజల జీవనాడి అయిన వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చెయ్యకుండా అటక ఎక్కించారని, ప్రజల చిరకాల కోరిక అయిన మార్కాపురం జిల్లా ప్రకటించకుండా ప్రజల నోట్లో మట్టి కొట్టారని, ధరలు ఆకాశాన్ని అంటుతున్న ప్రజల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. ఈ వైసీపీ పాలనపై అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని, తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ఈ నియోజకవర్గ యువతకు ఉద్యోగం, ఉపాధి అవకాశాలు వస్తాయని, వ్యాపార వర్గాలు అభివృద్ధి చెందుతారు అని, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి తో రైతులు బాగుపడతారని ఇవన్నీ ఒక తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలి అని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొట్టం శ్రీనివాస్ రెడ్డి, గుమ్మ గంగరాజు, వైదిపాడు ఎంపీటీసీ వెంకట నారాయణ రెడ్డి, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తెలుగు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## సంతూర్ సోప్ .. నెహ్రూ యూత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు


అగ్ని న్యూస్,తర్లుపాడు:మండల కేంద్రం తర్లుపాడు మెయిన్ బజారులో సంతూర్ సోప్ వారి ఆధ్వర్యంలో నెహ్రు యూత్ అధ్యక్షతన సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. జూనియర్స్, సీనియర్స్ విభాగంలో మొత్తం 60మంది మహిళలు పాల్గొన్న ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు సంతూర్ సోప్ వారు బహుమతులు ప్రధానం చేశారు. న్యాయ నిర్ణేతలుగా మార్కాపురం వాసవి క్లబ్ మహిళలు రేవతి, తులసి, శ్వేతలు వ్యవహరించారు.గెలుపొందిన విజేతలకు వాసవి సత్రం సభ్యులు పోలేపల్లి జనార్దన్, ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి,కోపరేటివ్ బ్యాంక్ మేనేజర్ వాడేలకృష్ణ ప్రసాద్,వేణుగోపాల స్వామి ఆలయ ధర్మకర్తలు జవ్వాజి విజయభాస్కర్,వెలుగొండ సత్రం అధ్యక్షులు కశెట్టి జగన్ చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు.సంక్రాంతి పర్వదినం సందర్భంగా చిన్నారులు దేవుని శ్లోకాలతో అలరించారు.ప్రత్యేకంగా షైక్ అప్సన అచ్యుతాష్టకము గీతాలాపనతో అందరిని ఆకట్టుకున్నది.చక్కగా స్పష్టంగా గీతాలాపన తో అలరించిన షేక్ అప్సనా కు పోలేపల్లి జనార్దన్ బహుమతిని ప్రధానం చేశారు.పలువురుప్రజలు అభినందనలు తెలిపారు అనంతరం చిన్నారులకు ఆటలపోటీలు నిర్వహించారు.ఈకార్యక్రమం లో నెహ్రుయూత్ అధ్యక్షులు పుల్లయ్య, కోప్షన్ అక్బర్ వలి,సురే సువర్ణ,చందా శివకుమార్,కోలగట్ల నారాయణరెడ్డి, గ్రామ పెద్దలు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## సుబ్బారెడ్డి ని పరామర్శించిన బీజేపీ నాయకులు



అగ్ని న్యూస్, ఒంగోలు: వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకుల దాడిలో గాయపడి, ఒంగోలు రిమ్స్ లో చికిత్స పొందుతున్న భారతీయ జనతా పార్టీ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లం సుబ్బారెడ్డి ని, మార్కాపురం నియోజకవర్గ బీజేపీ నాయకులు పరామర్శించారు.సుబ్బారెడ్డి ఇంటి మీదకు వెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాడి చేయడం అమానుషం అని బీజేపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పీవీ కృష్ణారావు అన్నారు. ఈ దాడిని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల దౌర్జన్యాలని ప్రశ్నించినందుకు ఈ విధమైన భౌతిక దాడులు చేయడం హేయమైన చర్య అని ఆయన అన్నారు.ఈ దాడులకు సరైన సమాధానం భారతీయ జనతా పార్టీ తరపున త్వరలోనే ఉంటుంది అని అన్నారు. పరామర్శించిన వారిలో కంభం వెంకట రమణ, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## బీజేపీ లో చేరిన మిట్టమీదపల్లి యువకులు



అగ్ని న్యూస్, మార్కాపురం: భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో మార్కాపురం మండలం మిట్టమీదిపల్లె గ్రామ యువకులు పలువురు బీజేపీ లో చేరారు.భారత దేశంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాలనకు ఆకర్షితులై, భారతీయ జనతా పార్టీలో చేరినట్లు యువకులు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో చిలుకూరి నితిన్,చిలుకూరి శివ,ఎగ్గోలు బాలు ,కటికల బాలు ,దాసు ఉన్నారు. వీరిని మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు, కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా అసెంబ్లీ ఇన్చార్జి కృష్ణారావు మాట్లాడుతూ ముందు ముందు నియోజకవర్గంలో చాలా చేరికలు ఉంటాయని, ప్రతి గ్రామంలో యువకులు ముందుకు వచ్చి భారతీయ జనతా పార్టీలో చేరే దానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు.మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో కమిటీలు వేస్తూ అన్ని బూత్ కమిటీలకు కార్యకర్తలను నియమించడం జరుగుతుందని, దేశభక్తి, జాతీయభావం కలవారినందరిని పార్టీలో చేర్చుకుంటామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కెవి రమణ రావు, నాగరాజు,ఏవీ సుబ్బారావు, ఎస్సీ సెల్ చింతల నాసరయ్య ,ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరించిన

### జడ్పిటిసి చలమారెడ్డి

ప్రజల మన్ననలు పొందుతున్న అగ్ని న్యూస్‌పేపర్ ద్వారా నాయకులు , అధికారులు ఎన్నో పాఠాలు నేర్చుకుంటున్నారన్నారు. నిత్యం గ్రామాలలో జరిగే సమస్యలపై ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలు వెలికి తీస్తున్న అగ్ని న్యూస్ పేపర్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలోవైస్ వైసీపీ గుండారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ గొట్టం గోపాల్ రెడ్డి, వైడిపాడు సర్పంచ్ బలుసుపాటి నాగరాజు, పార్టీ మండల సీనియర్ నాయకులు వల్లెల ఈశ్వర్ రెడ్డి, చిమట వెంగయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సిలిండర్ పేలి 5 ఇల్లు దగ్ధం

పూరిల్లు పూర్తిగా కాలిపోవడంతో బాధితులు కన్నీటి పర్యంతం అయ్యారు. వైయస్సార్ కాంగ్రెసు పార్టీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి తాడిపత్రి చంద్రశేఖర్, విషయం తెలుసుకుని లేల్లపల్లి గ్రామం లో పర్యటించారు.బాధితులను పరామర్శించి, అండగాఉంటామని హామీ ఇచ్చారు.ఈయన వెంట మండల పార్టీ నాయకులు ఆళ్ళ ఆంజనేయ రెడ్డి తదితరులు ఉన్నారు.















Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)